క్లుప్తంగా

మున్సిపల్ కార్యాలయంలో కూలిన పీఓపీ



అమరచింత: మున్సిపల్ కార్యాలయంలో పైక ప్పునకు ఏర్పాటు చేసిన పీఓపీ కుప్పకూలింది. మున్సిపల్ కార్యాలయాన్ని నిరుపయోగంగా ఉన్న పీఏసీఎస్ గోదాంలోకి మార్చేందుకు వాటికి మరమ్మతు చేపట్టేందుకు సుమారు రూ.36 లక్షలతో పనులు చేపట్టారు. పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ కార్యాలయం పైభా గంలో పీఓపీని ఏర్పాటు చేశాడు. పీఓపీ చేసి నాలుగేళ్లు కూడా కాకముందే వారం రోజుల కిందట వీచిన ఈదురు గాలికి కూలింది. నాణ్యత లేకుండా పీఓపీ పనులు చేసిన కాం ట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని మూడో, తొమ్మిదో వార్డు కౌన్సిలర్లు విజయరాములు, రాజశేఖర్‌రెడ్డి, పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

డ్రమ్‌సీడర్‌తో వరి సాగుపై అవగాహన



మదనాపురం: మండలంలోని అజ్జకొల్లులో శుక్రవారం కావలి సత్యనారాయణ పొలంలో డ్రమ్‌సీడర్ పద్ధతిలో వరి సాగు చేసే విధానం పై ఏఈఓ అనిత రైతులకు అవగాహన కల్పిం చారు. ఈ పద్ధతిలో వరి సాగు చేయడం వలన కూలీల కొరతను అధిగమించవచ్చని, వరు సకు వరుసకు దూరం ఉండడంతో గాలి, వెలు తురు తగిలి చీడపీడల నుంచి రక్షణ లభిస్తుం దని తెలిపారు. ఈ పద్ధతి ద్వారా 2 గంటల్లో ఎకరా పొలంలో విత్తనాలు వేసుకోవచ్చని పేర్కొన్నారు. కూలీల ఖర్చు తగ్గడంతో పాటు పంట అధిక దిగుబడి వస్తుందన్నారు. వ్యవ సాయ అధికారుల సూచనలు పాటించకుండా నేరుగా పెస్టిసైడ్ మందులు వాడొద్దని కోరారు.

చేగువేరాకు నివాళి



వనపర్తి టౌన్: జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో చేగువేరా 96వ జయం తిని పురస్కరించుకొని టీజేఏసీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. కార్యక్రమంలో కవులు గిరిరా జాచారి, డాక్టర్ నాయకంటి నరసింహశర్మ, గంధం నాగరాజు, ఆనంద్, రాందాస్, కృపాక ర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, కృపానందగౌడ్, విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి



ఆత్మకూర్: వినియోగదారులు, రైతులు తీసు కున్న రుణాలు సకాలంలో చెల్లించి కొత్త రుణాలు పొందాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్‌బ్యాంక్ మేనేజర్ నవీన్‌కుమార్, ఫీల్డ్‌ఆఫీ సర్ మహమ్మద్‌ఆలీ అన్నారు. శుక్రవారం మం డలంలోని పిన్నంచర్లలో వినియోగదారులకు అవగాహన కల్పించారు. పిల్లల భవిష్యత్‌కు ఉపయోగపడే డిపాజిట్ పాలసీలు, జీవి తబీమా, పంట రుణాలు, పొదుపు, బ్యాం క్‌లావాదేవీలు తదితర విషయాల గురించి వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది అభి నవ్, ప్రసాద్, కుమార్, గ్రామపెద్దలు నారాయ ణరెడ్డి, ఖాజన్న, రాబర్టు, దర్శన్‌గౌడ్, సత్యన్న, స్థానికులు ఉన్నారు.

నిందితులపై చర్యలు తీసుకోండి



పాన్‌గల్: జమ్మాపూర్‌లోని ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసుకున్న రేకుల షెడ్‌ను ధ్వంసం చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని బాధితురాలు ఎర్రం వెంకటమ్మ డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ఆమె తన గోడును శుక్ర వారం విలేకరులకు విన్నవించారు. ఇదే గ్రామానికి చెందిన ఎర్రం బాలస్వామి, ప్రశాం త్‌కుమార్, అలివేల అసభ్య పదజాలంతో తనను దూషిస్తూ తాను నిర్మించుకున్న రేకుల షెడ్, గోడలను పూర్తిగా ధ్వంసం చేశారని వాపోయారు. దీని విలువ దాదాపుగా రూ.3.50 లక్షలు ఉంటుందన్నారు. మహిళ అని చూడకుండా దూషించి, రేకుల షెడ్‌ను ధ్వంసం చేసిన వారిపై తగు చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. నిందితులపై పోలీ సులకు ఫిర్యాదు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

విద్యార్థుల అభ్యున్నతికి కృషి

వనపర్తి టౌన్: మనిగిల్ల జెడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యా యుడిగా విధులు నిర్వర్తిస్తున్న పలుస శంకర్‌గౌడ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతి పొం దారు. ఈ మేరకు జెడ్పీ చైర్మన్ ఆర్.లోక్‌నాథ్‌రెడ్డి శంకర్‌గౌడ్‌ను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లోక్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. శ్రీరంగాపురం మండలంలోని తాటిపాములకు చెందిన శంకర్‌గౌడ్ ఉపాధ్యాయ వృత్తితో పాటు ఎన్నో సామాజిక, సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడిగా సేవలు అందిస్తూ గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. కార్యక్రమంలో గెజి టెడ్ ప్రధానోపాధ్యాయుల అధ్యక్షుడు మద్దిలేటి, కార్యదర్శి గణేష్‌కుమార్, చంద్రశేఖర్, కవి జన జ్వాల, సతీష్‌యాదవ్, సాహితీవేత్త బైరోజు చం ద్రశేఖర్, మధుగౌడ్, ఉమ్మళ్ల రాములు, టీపీఆ ర్టీయూ జిల్లా అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, నాగరా జు, బండారు శ్రీనివాస్, బైరోజు శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్‌ఎంలకు సన్మానం

స్కూల్ అసిస్టెంట్ నుంచి జీహెచ్‌ఎంలుగా పదోన్నతి పొందిన నరేందర్, శ్రీనివాసులు, హను మంతు, శాంతన్న, శంకర్‌గౌడ్‌ను టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్. రవిప్రసాద్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పదేళ్లుగా పదోన్నతుల కోసం ఉపా ధ్యాయ సంఘాలు పెద్ద ఎత్తున చేసిన పోరాటాలకు ఫలితంగా దక్కిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, విద్యార్థులకు మెరుగైన విద్య అందించడంలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు హమీద్,



వనపర్తిలో జీహెచ్‌ఎంలను సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

జ్యోతి, అరుణ, వెంకటేష్, శ్రీనివాస్‌గౌడ్, చం ద్రయ్య, లక్ష్మణ్‌నాయక్, మురళి, కృష్ణయ్య, భగవం తు, తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్: మండలంలోని పలు ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం పలువురు జీహెచ్‌ఎంలు విధుల్లో చేరారు. పాన్‌గల్ బాలుర ఉన్నత పాఠశాలకు నరేం దర్, పాన్‌గల్ బాలికల ఉన్నత పాఠశాలకు విజయ లక్ష్మి, మాందాపూర్ ఉన్నత పాఠశాలకు అనంద్, కేతేపల్లి ఉన్నత పాఠశాలకు శ్రీనివాసులు, చిక్కేపల్లి ఉన్నత పాఠశాలకు శివయ్య, కదిరెపాడు ఉన్నత పాఠశాలకు కృష్ణ, చింతకుంట ఉన్నత పాఠశాలకు శేక్యనాయక్, రేమద్దుల ఉన్నత పాఠశాలలో జమీల్ జీహెచ్‌ఎంలుగా విధుల్లో చేరినట్లు విద్యాశాఖ అధికా రులు పేర్కొన్నారు. కొంత కాలంగా ఆయా పాఠశా లల్లో రెగ్యూలర్ హెచ్‌ఎంలు లేక ఇన్‌చార్జీలు విధులు నిర్వహించారు. రెగ్యులర్ హెచ్‌ఎంలు విధుల్లో చేరడంతో ఆయా పాఠశాలలకు ఇబ్బం దులు తొలిగిపోయాయి.

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల జీహెచ్‌ఎంగా బాధ్యతలు చేపట్టిన విష్ణువర్ధన్‌రెడ్డిని శుక్రవారం పీఆర్‌టీయూ టీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కాంప్లెక్స్ పరిధిలో విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు అం కితభావంతో విధులు నిర్వర్తించాలన్నారు. కార్యక్ర మంలో పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, కార్యదర్శి ఈశ్వర్‌రెడ్డి, శివశంకర్ యాదవ్, బాలసుబ్రమణ్యం, మండల అధ్యక్షుడు దాసరి చిన్నరాములు, ప్రధాన కార్యదర్శి రాజు, రామచంద్రయ్య, ఈశ్వర్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వనపర్తిలో శంకర్‌గౌడ్‌ను సన్మానిస్తున్న జెడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి



శ్రీరంగాపురంలో హెచ్‌ఎంను సన్మానిస్తున్న టీపీఆర్టీయూ నాయకులు

బాధిత రైతుకు న్యాయం చేస్తాం

పాన్‌గల్: గతేడాది కురిసిన భారీ వర్షాలకు సమీపం లోని కేఎల్ఐ కాల్వ ధ్వంసమై పాన్‌గల్ శివారులోని చెనమోని బాలస్వామి మామిడి తోటకు నష్టం జరి గింది. ఇటీవల జిల్లా కేంద్రంలో మంత్రి జూపల్లి అధికారులతో సమీక్ష నిర్వహించగా.. రైతుకు సంభ వించిన నష్టాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మంత్రి ఆదేశానుసారం శుక్రవారం ఇరిగేషన్ అధి కారులు ఈఈ మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో రైతు పొలాన్ని పరిశీలించి ఎన్ని చెట్లుకు నష్టం జరిగింది అనే వివరాలు, కోతకు గురైన పొలం, ధ్వంసమైన కేఎల్ఐ కాల్వను పరిశీలించి వివరాలు సేకరించారు. కాల్వ ధ్వంసమైన సమయంలో సమీ పంలోనే ఉన్న మామిడి తోటలోని దాదాపుగా 45 చెట్లు నేలమట్టం అయ్యాయని బాధిత రైతు అధికా



వివరాలను పరిశీలిస్తున్న ఇరిగేషన్ అధికారులు

రులకు వివరించారు. పూర్తి నివేదికను జిల్లా అధికా రులకు నివేదిస్తామని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐబీ ఏఈ వెంకటేష్, గిరిధర్‌రావు, కాంగ్రెస్ నాయకులు బ్రహ్మయ్య, రైతు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

వనపర్తిటౌన్: జిల్లా కేంద్రంలోని 1వ వార్డుకు చెం దిన ఉందేకోటి రాములు మృతి చెందిన విష యాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే మేఘారెడ్డికి చెప్పారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, సమన్వయకర్త లక్కాకుల సతీష్ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శుక్రవారం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే పం పించిన రూ. 10వేల ఆర్థికసాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మేఘారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని బాధిత కుటుంబానికి భరోసానిచ్చారు. కార్యక్రమంలో వెంకటేష్, రవి యాదవ్, రంజిత్‌కుమార్, మోహన్‌రాజ్, దేవన్ననా యుడు, నాగరాజు, పెంటన్న, శ్రీను ఉన్నారు.

కార్మికుడి కుటుంబానికి..

అమరచింత: మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మి కుడిగా విధులు నిర్వహిస్తున్న సురేష్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మున్సిపల్



అమరచింతలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ

చైర్‌పర్సన్ మంగమ్మ అన్నారు. మున్సిపల్ కార్మి కుడిగా విధులు నిర్వహిస్తున్న సురేష్ మెదడులో రక్తం గడ్డకట్టడంతో అనారోగ్యానికి గురై గురు వారం రాత్రి మృతి చెందాడు. మున్సిపల్ చైర్‌ప ర్సన్, కమిషనర్ నురుల్‌నదీం తో పాటు సిబ్బంది సురేష్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. దహన సంస్కార ఖర్చుల కోసం రూ.10 వేలను మృతుడి భార్యకు అందజేశారు. కుటుంబం లో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

పంట రుణాలు మంజూరు చేయాలి

వీపనగండ్ల: వానాకాలం పంట సీజన్ ప్రారంభ మైన నేపథ్యంలో స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ రుణ పరిమి తిని పెంచి రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలోని ఇండియన్ ఓవర్‌సిస్ బ్యాం కు ఆవరణలో శుక్రవారం రైతు సంఘం ఆధ్వర్యం లో నిరసన చేపట్టారు. రుణమాఫీని ఆగస్టు 15 నాటికి చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో పాత బకాయిలకు సంబంధం లేకుండా ప్రతి రైతుకు రుణాలు వెంటనే అందజేయాలని ఆయన కోరారు. ఈ తర్వాత బ్యాంకు మేనేజర్ రవీంద్రబా బుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీహెచ్ వెంకటయ్య, వెంకటేశ్వర్లగౌడ్, వెంకట్‌రెడ్డి, రామన్‌గౌడ్, వెంకటస్వామి, రాజు, వీరన్న తదిత రులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



మాట్లాడుతున్న సతీష్‌యాదవ్

వనపర్తి: జిల్లా ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ, పేషెంట్ కేర్ విభాగాల్లో పనిచేస్తున్న తమకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని శుక్రవారం ఉదయం జిల్లా జనరల్ ఆస్పత్రి ఎదుట కార్మికులు నిరసన చేపట్టారు. నిరసన కార్యక్రమా నికి అఖిలపక్ష ఐక్యవేదిక, ఏఐటీయూసీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్య వేదిక అధ్యక్షుడు సతీష్‌యాదవ్ మాట్లాడుతూ.. జిల్లా ఆస్పత్రిలో గడిచిన రెండేళ్లలో సిబ్బంది నియా మకాలు, వేతనాల చెల్లింపుల్లో చోటుచేసుకున్న అవ కతవకలపై ఉన్నతాధికారులు విచారణ చేసి బాధ్యు లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిబ్బందికి ఇవ్వాల్సిన వేతనాల్లో ఏజెన్సీ నిర్వాహకులు కోత విధిస్తున్నట్లు ఫిర్యాదులు అం దినా అధికారులు దృష్టి సారించకపోవటం ఏమిటని ప్రశ్నించారు. ఎంసీహెచ్‌లో ఎలాంటి టెండర్లు లేకుండా తుక్కు సామగ్రిని అమ్మేశారని, ఈ విషయంపై విచారణ చేయాల్సిన అవసరం ఉం దని కోరారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రణాళికా సం ఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి, కలెక్టర్ తేజ స్‌నందులాల్‌పవార్ స్పందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సురేష్, గోపాలకృష్ణ, గంధం నాగరాజు ఉన్నారు.

స్వీపర్ల ధర్నా

పెబ్బేరు రూరల్: పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ ఏఐటీ యూసీ ఆధ్వర్యంలో శుక్రవారం స్వీపర్లు కలెక్టరేట్ కార్యాలయం గేటు ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష, జిల్లా సహాయ కార్యదర్శి గోపాల కృష్ణ, ఖాజపాషా, రషీద్, కోశాధికారి ఖయ్యూం, గోపాల్‌గౌడ్, వెంకటేష్, బాలపీరు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణపై అవగాహన



ఆత్మకూర్‌లో మాట్లాడుతున్న డాక్టర్ శరత్‌కుమార్

ఆత్మకూర్: జాతీయ నులి పురుగుల నివారణ కార్య క్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆత్మకూర్, అమరచింత మండ లాల హెచ్‌ఎంలకు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల, కళాశాలల సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వైద్యాధికారి డాక్టర్ శరత్‌కుమార్ మాట్లాడుతూ 20వ తేదీ నుంచి ఆల్బెండజోల్ మాత్రలు ఏడాది నుంచి 19 ఏళ్ల వయస్సు విద్యార్థు లకు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. కార్యక్ర మంలో ఎంపీడీఓ సుజాత, ఎంఈఓ భాస్కర్‌సింగ్, సీహెచ్‌ఓ సురేష్‌కుమార్, హెల్త్‌సూపర్‌వైజర్ సురేం దర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: నులిపురుగుల నివారణకు మండ లంలోని ప్రతి గ్రామంలో మాత్రల పంపిణీ కార్యక్ర మాన్ని చేపట్టాలని ఎంపీడీఓ వెంకటాచారి తెలి పారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నులిపురుగుల నివారణపై అంగన్ వాడి టీచర్లు, ఉపాధ్యాయులు తదితరులకు అవగా హన కల్పించారు. కార్యక్రమంలో కమాలోద్దీన్‌పూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి రాంచంద్రారెడ్డి, ఖిల్లాఘన పురం పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, సూపర్‌వైజర్ నర్సింహులు, మేలక నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



ఆత్మకూర్‌లో పారిశుద్ధ్య పనులు చేస్తున్న సిబ్బంది

ఆత్మకూర్: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని, దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలను తీసుకుని రోగాలను తరిమేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ నాగరాజు అన్నారు. శుక్రవారం ఫ్రైడే డ్రైడే సందర్భంగా ఎనిమిదో వార్డులో సిబ్బందితో కలిసి ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలను చేప ట్టారు. వర్షాల కారణంగా నివాసాల పరిసరాల్లో వర్షపు నీరు చేరి దోమలు వ్యాప్తి చెందే అవకాశాలు న్నాయన్నారు. డ్రమ్ములు, హౌసులు తదితర వాటిలో నీరు నిల్వ ఉంచకుండా శుభ్రంగా ఉంచు కోవాలని సూచించారు.

పాన్‌గల్: వర్షాకాలం సీజన్ ప్రారంభం అయినం దున పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో అందు బాటులో ఉంటూ పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీఓ కోటేశ్వర్ అన్నారు. శుక్ర వారం మండలంలోని కేతేపల్లి, తెల్లరాళ్లపల్లి గ్రామాల్లో పర్యటించి పంచాయతీ రికార్డులు, నర్సరీలు, పల్లె ప్రకృతివనాలు, అంగన్‌వాడీ కేం ద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ప్రతి నిత్యం నిర్వహించాలని, తాగునీటి పైపులైన్ల లీకే జీలు లేకుండా చూసుకోవాలని, చెత్తను ఇష్టానుసా రంగా కాలనీల్లో పారవేయకుండా చెత్త ట్రాక్టర్ వచ్చినప్పుడు ట్రాక్టర్‌లో వేసేలా గ్రామస్తులకు అవ గాహన కల్పించాలని ఆదేశించారు. జీపీ రికార్డు లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. విధుల నిర్వహణలో అలసత్వం వహించే సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఫొటోకు పోజిచ్చి..



అమరచింత: ప్రతి శుక్రవారం మున్సిపల్ కేం ద్రంలో పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు చేపట్టాల్సిన ఫ్రైడే.. డ్రైడే కార్య క్రమాన్ని కేవలం ఫొటోకు పోజిచ్చి ముగించే శారు. అమరచింత పట్టణంలో శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, కమిషనర్ నురుల్‌నదీం తో పాటు మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి కార్యాలయం వెనకాల కార్య క్రమం నిర్వహించారు. కానీ సమీప ఇళ్ల వద్ద ప్రజలకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించ కుండానే కేవలం పది నిమిషాల వ్యవధిలోనే ముగించడం విశేషం.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

కోడేరు: విద్యుదాఘాతంతో ఎద్దు మృతిచెందిన ఘటన శుక్రవారం మండల కేంద్రంలో చోటుచేసు కుంది. గ్రామానికి చెందిన బద్దుల నరసింహకు సం బంధించిన ఎద్దు ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర ఎర్తు వైర్‌కు తగిలి ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఎద్దు విలువ రూ.80 వేల వరకు ఉంటుందని బాధితుడు తెలిపారు.

మిషన్ భగీరథ ఇంటింటి సర్వే



కిష్టగిరిలో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

పాన్‌గల్: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో మిషన్ భగీరథ ఇంటింటి సర్వే కొనసా గుతుంది. శుక్రవారం మండలంలోని తెల్లరాళ్లపల్లి తండాలో జరుగుతున్న సర్వేను ఎంపీడీఓ కోటేశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ నల్లాల ద్వారా తాగునీరు అందుతుందా.. సరఫరాలో ఇబ్బందులపై ఆరా తీశారు. సర్వేను నిబంధనల మేరకు పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి నర్మద, ఫీల్డఅసిస్టెం టు సోమ్లానాయక్ పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: కలెక్టర్ ఆదేశాల మేరకు వనపర్తి మండలంలోని కిష్టగిరి పంచాయతీలో మిషన్ భగీ



తెల్లరాళ్లపల్లిలో మిషన్ భగీరథ సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ కోటేశ్వర్

రథ సర్వేను ఎంపీడీఓ రాఘవ శుక్రవారం పరిశీ లించారు. ఈ సర్వే ద్వారా గ్రామంలో ఎన్ని కుటుం బాలకు మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు ఉన్నాయని ఆరా తీశారు. నల్లా కనెక్షన్ లేని కుటుంబాలు ఎన్ని ఉన్నాయో తెలుస్తాయని ఎంపీడీఓ తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి మదన్‌కుమార్‌రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

పాన్‌గల్: ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని కేతేపల్లి ఉన్నత పాఠశా లలో విద్యార్థులకు పుస్తకాలు, నోటు పుస్తకాలు పం పిణీ చేశారు. అనంతరం జాతీయ మెరిట్ స్కాల ర్‌షిప్‌కు అర్హత సాధించిన విద్యార్థి రాకేష్‌ను అభి నందించారు. గణిత ఉపాధ్యాయురాలు రాజమ్మ విద్యార్థిని అభినందిస్తూ రూ.1000 నగదు ప్రోత్సహ కాన్ని అందజేశారు. పాఠశాలలో జీహెచ్‌ఎం శ్రీని వాసులును పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ స్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్ర మంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ అలివేలమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, దబ్బావెంకటయ్య , ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

బడిఈడు కలిగిన పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చది వించాలని కోరుతూ మండలంలోని జమ్మాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం వీరశేఖర్‌చారీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి



శ్రీరంగాపురం పాఠశాలలో పుస్తకాలు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ రాజేంద్రప్రసాద్

ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులను తల్లి దండ్రులకు వివరించారు.

మదనాపురం: మండలంలోని తిర్మలాయపల్లి ప్రాథ మిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు పుస్త కాలు, యూనిఫాంను హెచ్‌ఎం మద్దిలేటి అందిం చారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ కావేరి, చంద్రశేఖర్, మన్యానాయక్, మమత, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో జెడ్పీటీసీ రాజేంద్రప్రసాద్‌యాదవ్, జీఎచ్‌ఎం విష్ణువర్ధన్‌రెడ్డి విద్యార్థులకు నోట్, రాత పుస్తకాలు, యూనిఫాం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎల్లస్వామి, ఏపీఎం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



కేతేపల్లి ఉన్నత పాఠశాలలో..




జమ్మాపూర్‌లో..




తిర్మలాయపల్లిలో..

చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం



డీఎంఆర్‌ఎం పాఠశాలలో సామూహిక అక్షరభ్యాసంలో చిన్నారులు

అమరచింత: బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో కొత్తగా చేరిన చిన్నారులకు శుక్రవారం సామూహిక అక్షరభ్యాస కార్యక్రమం ద్వారా అక్షరాలు దిద్దించారు. డీఎంఆర్‌ఎం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో భవిత కేంద్రంతో పాటు ఒకటో తరగతిలో చేరిన చిన్నారులకు కొత్త పలకలు, చాక్‌పీస్‌లు అందించి సరస్వతి అక్షరంతో ఓనమాలు దిద్దించారు. ఈసందర్భంగా ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు బడిఈడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పిం చేందుకు ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు చదువు



కొత్తసూగూరు ప్రాథమిక పాఠశాలలో..

ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తున్నామని తెలి పారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం కరుణాకర్, హెచ్‌ఎం బాలస్వామి, సీఆర్పీ స్వామి పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: మండలంలోని కొత్తసూగూరు ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం దయానంద్ ఆధ్వ ర్యంలో శుక్రవారం పాఠశాలలో కొత్తగా చేరిన విద్యా ర్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వ హించారు. హెచ్‌ఎం, ఉపాధ్యాయులు రజిత, సుమ తి, అంగన్‌వాడీ కార్యకర్త మంజులతో కలిసి విద్యా ర్థులకు అక్షరాబ్యాసం చేయించారు. కొత్తగా చేరిన విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం అందజేశారు.